1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
మంగళవారం | మార్చి 26, 2024 | www.navatelangana.com

## పండుగ వేళ.. నీటికటకట



- పైప్‌లైన్ మరమ్మతు చేయకపోవడతో రెండురోజులుగా తాగునీటి సరఫరా బంద్

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండల కేంద్రంలో రెండు రోజులుగా తాగునీరు సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకవైపు హెూలీ పండుగ వేళ తాగునీటి కటకట నెలకొంది. అధికారుల తీరుపై ప్రజలు మండిపడుతున్నారు. పైప్‌లైన్ మరమ్మతులు చేపట్టకపోవడంతో రెండు రోజులుగా నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు బోరు మోటార్లను ఆశ్రయించాల్సి వస్తుంది. ముందస్తుగానే మరమ్మతులు చేసి ఉంటే ఈ దుస్థితి నెలకొనేది కాదన్నారు. సోమవారం గ్రామపంచాయతీ సిబ్బంది ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారి సమీపంలోని జీవధాన్ హాస్పిటల్ వద్ద తాగునీటి పైపులైను మరమ్మతులను చేపడుతున్నారు. పైపులైను మరమ్మతు పూర్తయితే తాగునీరు అందించవచ్చని సిబ్బంది అంటున్నారు.

## లాస్యను హత్య చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి

- ఐద్వా మహిళా సంఘం డిమాండ్

నవతెలంగాణ-ఆర్మూర్


బాధిత కుటుంబానికి పరామర్శ

లాస్యను లైంగికదాడి చేసి హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఐద్వా నాయకులు డిమాండ్ చేశారు. ఆర్మూర్ పట్టణంలోని సంతోష్‌నగర్‌కు చెందిన లాస్య కుటుంబాన్ని సోమవారం ఐద్వా నాయకులు పరామర్శించారు. హత్య చేసిన నిందితుడు హత్య జరిగిన స్థలంలో చాకు, ఐఫోన్ అక్కడే వదిలినప్పటికీ హత్య జరిగి మూడు రోజుల్లో అవుతున్నా ఇప్పటివరకు నిందితుల ఆచూకీ దొరకకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు.

వివరాలు మెయిన్‌లో..

# హోలీ.. ఆనందాల కేళీ

- సంబురంగా హోలీ వేడుకలు
- రంగులు చల్లుకున్న చిన్నా.. పెద్ద

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/కంఠేశ్వర్

హోలీ వేడుకలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. చిన్నా పెద్దతేడా లేకుండా రంగుల్లో మునిగితేలారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేడుకలు కొనసాగాయి. ఈసారి సౌండ్‌బాక్సులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేస్తూ హోలీ నిర్వహించుకున్నారు. వేడుకల్లో భాగంగా చిన్నపిల్లలకు కుడకలు, చక్కెర పేరాలు వేశారు.

నిజామాబాద్ నగరంలో హోలీ సందర్భంగా వీధులు మొదలుకొని, కాలనీలు, అపార్ట్ మెంట్లు గ్రేటర్ కమ్యూనిటీల వరకు హెూలీ సంబరాలతో కోలాహలంగా మారాయి. ఉదయం నుంచే ఒకరి నొకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వీధులగుండా డప్పుల తో పాటలు పాడుతు రంగులు పూసుకున్నారు. యువతులు తమతోటి వారికి రంగులు చల్లుకుంటూ హెూలీని నిర్వహించుకున్నారు. చిన్న పిల్లలు తోటిపిల్లలపై రంగునీళ్లను చల్లుకున్నారు.


హోలీ వేడుకల్లో చిన్నారులు సందడి..


రంగులు చల్లుకుంటూ నృత్యం చేస్తున్న మహిళలు

ఉదయం నుంచే స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద రంగులు పోసుకోవడంతో వీధులన్ని రంగులమయం అయ్యాయి. పలుచోట్ల హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా కాలనీల కమిటీల ఆధ్వర్యంలో డీజే సౌండ్ సిస్టం ఏర్పాటు చేసుకుని రంగులు చల్లుకుంటూ నృత్యాలు చేశారు. యేడాదికోమారు వచ్చేరంగుల పండగ హెూలీ కావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రంగులలో యువకులు పెద్దలు సంబరాల్లో మునిగిపోయారు. యువకులు


యువతుల నృత్యం

బైక్‌లపై తిరుగుతూ స్నేహితులను, బంధువులను కలుస్తూ రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రంగులతో పాటు కోడి గుడ్డు, టమాటాలతో కొట్టుకుంటూ ఉల్లాసంగా వేడుకలు చేసుకున్నారు. మరికొందరు చిత్ర విచిత్రమైన మాస్కులు, విగ్‌లను ధరించి పండుగలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేందుకు యత్నించారు.


పిల్లలకు కుడకలు, చక్కెర పేరాలు వేస్తూ..


నృత్యం చేస్తున్న యువకులు



రెండు గ్రూపులుగా విడిపోయి పిడిగుద్దుల వర్షం కురిపించుకుంటున్న హున్సా గ్రామస్తులు

## ఉత్కంఠగా పిడిగుద్దులాట

- ఉపిరిబిగపట్టి తిలకించిన జనం
- జనంతో కిక్కిరిసిపోయిన హున్సా

నవతెలంగాణ-బోధన్

హెూలీ పండగ వస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆ గ్రామ వైపే అందరి చూపు. కామదహనం తెల్లారి హెూలీ పండుగ నాడు బోధన్ నియోజకవర్గం సాలూర మండలంలోని హూన్స గ్రామం జనంతో కిక్కిరిసిపోతుంది. ఇసుక వేస్తే రాలనంత జనం ఆ గ్రామానికి చేరుకుంటారు. దానికి కారణం ఆ గ్రామంలో తరతరాలుగా సాగుతున్న పిడుగుద్దు లాటను నిర్వహించడం. గత దశాబ్దాల కాలం నుండి ఈ గ్రామంలో పిడుగుద్దులాట సాంప్రదాయపద్ధంగా గ్రామస్తులు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం ఉదయం రంగులాడిన తర్వాత మధ్యాహ్నం గ్రామం శివారులో కుస్తీ పోటీలను నిర్వహించారు. అనంతరం సాయంత్రం 6 గంటలకు గ్రామం నడిబొడ్డున ఇరువైపులా పెద్ద దుంగలను పాతి దానికి పొడవైన తాడును కట్టి పిడుగుద్దులాట ఆడటానికి సిద్ధం చేశారు. సాంప్రదాయాను సారంగా డప్పుల సప్పుళ్లతో గ్రామంలోని కుల సంఘాల పెద్దలను ఆట స్థలానికి ఆహ్వానించారు. అనంతరం ఇరువైపులా గ్రామస్థులు రెండు గ్రూపులుగా విడిపోయి ఒక చేత్తో దుంగలకు కట్టిన తాడు పట్టుకుని ఒక చేతితో ఒకరిపై ఒకరు పిడుగుద్దులు కురిపించారు. ఇలా పది నిమిషాల పాటు పిడుగుద్దులతో ఆటస్థలం దద్దరిల్లి పోయింది. ఎవరికి దెబ్బలు తగులుతున్నాయో అర్థం కాని పరిస్థితి. అయినా గ్రామస్తులు వెనుకంజ వేయలేరు. పిడుగుద్దులాట పూర్తి కాగనే గ్రామస్తులు ఒకరికొకరు ఆలింగనం చేసుకొని హెూలీ శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. గాయాలైన వారు కామ దహనం జరిగిన బూడిద, పసుపు, సున్నం రాసుకున్నారు. పిడిగుద్దు లాట తిలకించడానికి సమీప ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాల నుండి జనం భారీ సంఖ్యలో తరలిరావడంతో గ్రామం కిక్కిరిసిపోయింది. అలాగే గ్రామంలో పెద్ద సంఖ్యలో జాతర ఏర్పాటు చేశారు. కాగా గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థిపై సర్వత్రా ఆసక్తి

- ప్రకటన కోసం ఆసక్తిగా చూస్తున్న కాంగ్రెస్ నాయకులు
- రేపు ప్రకటించే అవకాశం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటనపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్, బీజేపీలు తమ అభ్యర్థులను ఇది వరకే ప్రకటించగా.. కాంగ్రెస్ అభ్యర్థి ప్రకటనపై కాంగ్రెస్ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. అనేక సమీకరణాలు, అంతర్గత సర్వే ఇతరాత్ర అంశాలు పరిశీలించి గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికను ఆచీతూచీ చేపడుతుంది. ఈ నేపథ్యంలో ఆలస్యం చేస్తే మరింత నష్టం చేకూరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రేపు(బుధవారం) అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి.

అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపుతో అధికారం చేపట్టి జోష్‌లో



ఉన్న కాంగ్రెస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక సీట్లు కైవసం చేసుకునేందుకు ప్రణాళికలు రూపొందిస్తుంది. దీంట్లో భాగంగా అభ్యర్థులను ప్రకటనపై ఆచీతూచీగా వ్యవహరిస్తుంది. స్థానిక అంశాలు, అభ్యర్థుల బలాబలాలతో పాటు సర్వేలను ప్రధానంగా నమ్ముకుంది. ఈ నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని రెండు పార్లమెంట్ సెగ్మెట్‌లు అయిన నిజామాబాద్, జహీరాబాద్ స్థానాల్లో జహీరాబాద్‌కు మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్‌ను ఖరారు చేసింది. అయితే నిజామాబాద్ స్థానంపై ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదు. అభ్యర్థి ఖరారు కాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో పాటు ఇతర పార్టీల వారికి, ప్రజలకు ఎప్పుడు అభ్యర్థిని ప్రకటిస్తారోనని ఉత్కంఠత నెలకుంది.

**బీఆర్ఎస్, బీజేపీ నుంచి ఇది వరకే ప్రకటన**

నిజామాబాద్ పార్లమెంట్ స్థానానికి ఇది వరకే బీజేపీ నుంచి అరవింద్, బీఆర్ఎస్ నుంచి బాజిరెడ్డి గోవర్ధన్‌కు టికెట్ ఖరారు చేశాయి. ఇరువురూ ఇది వరకే ప్రచారం చేపట్టారు. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోలో కోరుట్ల, జగిత్యాల, బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్, బోధన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీసీ కులస్తుల ఓటర్లు అధికంగా ఉండటంతో బీజేపీ, బీఆర్ఎస్ బీసీ అభ్యర్థులను ప్రకటించాయి. వీటన్నిటి సమీకరణాల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్టు సమాచారం.

**రేసులో జీవన్‌రెడ్డి**

నిజామాబాద్ స్థానంపై పోటీకి పలువురి పేర్లు వినిపించినప్పటికీ చివరికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్‌రెడ్డికే అధిష్టానం మొగ్గుచూపినట్టు సమాచారం. అయితే రేసులో బాల్కొండ నియోజకవర్గం నుండి 2023 ఎన్నికలలో కాంగ్రెస్ నుండి పోటీ చేసి అభ్యర్థి ముత్యాల సునీల్‌రెడ్డి ఉన్నారని అంతేకాకుండా వైద్య వృత్తిలో ఎన్నో సంవత్సరాలుగా సేవలందిస్తు, సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న డాక్టర్ కవిత రెడ్డి పేరు సైతం వినిపించింది. కానీ జీవన్‌రెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. కానీ చివరి నిమిషంలో ఏదైనా జరగొచ్చని, అభ్యర్థిని మార్చే అవకాశం లేకపోలేదని చర్చలు వినిపిస్తున్నాయి. అయితే పార్టీ ఎన్నికల కమిటీ సమావేశం ఈ నెల 27వ తేదీన నిర్వహించే అదే రోజు అభ్యర్థిని ప్రకటించనున్నట్టు సమాచారం.

## మెడికల్ బిల్లులను మంజూరు చేయండి

- పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు డిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్


మాట్లాడుతున్న రామ్మోహన్‌రావు

అనేక రోజులుగా ప్రభుత్వం వద్ద పెండింగ్ లోనున్న పెన్షనర్ల మెడికల్ బిల్లులను మార్చి 31వ తేదీ లోపుగా మంజూరు చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్‌అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం అసోసియేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అనుమతించని కారణంగా పెన్షనర్లు లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి వైద్యం చేయించుకున్నారని అందులో కొంత భాగాన్ని మాత్రమే ప్రభుత్వం అనుమతించిందని, ఖర్చుపెట్టిన డబ్బు, నగదు చేతికి రావటానికి నెలల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మార్చి 31 తేదీ లోపుగా పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను మంజూరు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు హనుమాన్లు కార్యదర్శి ప్రసాద్ రావు, అసోసియేట్ ప్రెసిడెంట్ సుదర్శన్ రావు, కోశాధికారి ఈవిఎల్ నారాయణ జిల్లా నాయకులు భోజరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి మొరం మాఫియా దందా


జేసీబీతో మొరం తవ్వకాలు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలో గత కొంతకాలంగా అర్ధరాత్రి సమయంలో మొరం మాఫియా దందా గుట్టు చప్పుడు కాకుండా సాగుతుంది. ఆదివారం రాత్రి అంతంపల్లి గ్రామంలోని ఎర్రకుంట చెరువులో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా జెసిబి, టిప్పర్లను పెట్టి మొరం తరలిస్తున్నారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు చెరువు వద్దకు వెళ్లి అక్రమంగా తరలిస్తున్న జెసిబి, టిప్పర్ లను పట్టుకునే ప్రయత్నం చేయడంతో అక్కడ నుండి పారిపోయారు. ఈ విషయాన్ని ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్సై సాయికుమార్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. టిప్పర్లు పట్టుకునే సమయంలో గ్రామస్తుల పైకి దూసుకొచ్చేయత్నం చేశారని, తప్పించుకొని ప్రాణాలు కాపాడుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొరం దందా విషయాన్ని జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేస్తామని, అక్రమం దందా జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ శాఖ పై ఎంతైనా ఉందని తెలిపారు.

## కలెక్టరేట్‌లో హోలీ వేడుకలు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో సోమవారం హెూలీ వేడుకలను టిఎన్జీవోఎస్, టీజీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. టీఎన్జీవోస్ కార్యదర్శి బి. సాయిలు, టీజీవో అధ్యక్షుడు దేవేందర్, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేపట్టారు. ఉద్యోగులు ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ సంబరాలు చేసుకున్నారు. దీంతో కలెక్టరేట్ ఆవరణలో పండగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో ప్రతినిధులు నాగరాజు, దేవరాజు,యు. సాయిలు, సంతోష్ కుమార్, జుగల్ కిషోర్, రాజలింగం పాల్గొన్నారు.

# బడేమియాల బడాస్కెచ్

- రాజకీయ వ్యూహంలో భాగంగా సంతల వేలం పేరుతో సంది
- పంచాయతీ పైసలతోనే.. పంచాయతీపై పట్టుకు ప్రణాళికలు
- ప్రశ్నార్థకంలో ప్రజలకు సౌకర్యాలు, సఫాయిల వేతనాలు

నవతెలంగాణ-నవీపేట్



సంతల వేలం.. వ్యాపారం నుంచి రాజకీయంగా మారుతోంది. నవీపేట్ మేకల, వారంతపు సంతలకు అప్‌సెట్ ధర రాకపోవడంతో మూడు పర్యాయాలు నిర్వహించి వాయిదా పడ్డ విషయం విధితమే. అధికారం చేతిలో ఉంటే కొండమీది కోతి నైన దించవచ్చనే భావనతో బడేమియాలు పెద్దస్కెచ్ వేస్తున్నట్టు సమాచారం. ఈసారి ఎలాగైనా పంచాయతీపై పట్టు సాధించాలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. దానికి పంచాయతీ వేలంలో సిండికేటుగా మారి పంచాయతీకి వచ్చే డబ్బులతోనే కొందరు అసంతృప్తులను సంతృప్తి పరిచేందుకు సిద్ధమయ్యారు.

కాదేది కవితకు అనర్హం. ఇది ఓల్డ్ వర్షన్. కాదేది రాజకీయాలకు అనర్హం. ఇది ఇప్పుడు నడుస్తున్న కొత్త ట్రెండ్. నవీపేట్ సంతల కోసం కొందరు బడేమియాలు నడిపిస్తున్న బడా స్కెచ్‌గా భావిస్తున్నారు.

**పంచాయతీ పైసలతోనే.. పంచాయతీపై పట్టు**

గతంలో బడేమియాల కుటుంబం నుండి రెండు పర్యాయాలు వార్డు సభ్యుడిగా గెలిచి పాలకవర్గంలో ఉండడంతో సంతల వేలంలో తాము అనుకున్న విధంగా సక్సెస్ అయ్యారు. 2019 ఎన్నికల్లో వార్డు సభ్యుడిగా, సర్పంచ్‌గా పోటీ చేసి ఓడిపోవడంతో పంచాయతీలో పట్టు కోల్పోయారు. అంతకుముందు మేకల సంత వేలం సుమారు 12 లక్షలు మాత్రమే ఉండగా 2019 నుంచి పాలకవర్గం వేలం పాటలను నిక్కచ్చిగా నిర్వహించడంతో ప్రతి ఏటా సుమారు పది లక్షలకు పైగా పెరిగి గత ఏడాది మేకల సంత 55 లక్షల 16 వేలకు పలికింది. వారంతపు సంత సైతం సుమారు రెండు లక్షల నుండి 15 లక్షలకు పెరిగింది. అధికారం చేతిలో ఉంటే కొండమీది కోతి నైన దించువచ్చనే భావనతో ఈసారి ఎలాగైనా పంచాయతీపై పట్టు సాధించాలనే పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. దానికి పంచాయతీ వేలంలో సిండికేటుగా మారి పంచాయతీకి వచ్చే డబ్బులతోనే కొందరు అసంతృప్తులను సంతృప్తి పరిచేందుకు సిద్ధమైనట్టు సమాచారం.

**సంతల వేలం పేరుతో సంధి**

బడేమియాల పేరు చెబితే పచ్చి గడ్డి వేస్తే భగ్గుమనే కొందరిని సంతల వేలం పేరుతో సంధి కుదుర్చుకొని సిండికేటు గాళ్లకు మధ్యవర్తిత్వం వహించే బాధ్యతను ఇచ్చి పెద్దరికం అప్పజెప్పారు. దీంతో వేలం పాటలో పాల్గొనే వారికి తాంబూలాలు ఇచ్చి భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో తమకు అనుకూ లంగా మలుచుకునేం దుకు బిగ్ స్కెచ్ వేసినట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది.

**ప్రశ్నార్థకంలో ప్రజల,సఫాయిల సౌకర్యాలు**

బడేమియాల రాజకీయ వ్యూహంలో స్థానిక ప్రజల, సఫాయి సిబ్బంది సౌకర్యాలు ప్రశ్నార్థకంగా మారనున్నాయి. భవిష్యత్తులో సంతల వేలంలో అప్సెట్ ధరను తగ్గించి పంచాయతీ ఆదాయాన్ని గండి కొట్టాలని భావిస్తున్నారు. దీంతో ఈ ఏడాది కాకుండా భవిష్యత్తులో సైతం ప్రజల మౌలిక సదుపాయాలతో పాటు సఫాయి కార్మికులకు పంచాయతీ నుండి అందే సౌకర్యాలు సైతం ప్రశ్నార్థకంగా మారనున్నాయి. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఏడు ఎనిమిది నెలల వరకు కేంద్ర నిధులు పంచాయతీకి రావడం కష్టతరం కావడంతో ఊపిరి పోతుంటే ముక్కులు మోసినట్లు పంచాయతీ పరిస్థితి ఏర్పడింది. కాబట్టి జిల్లా అధికారులు సంతల వేలం విషయంలో బడేమియాలా రాజకీయాలకు రాజీ పడకుండా జిల్లాలోని సంతల కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేసి భరోసా ఇచ్చి వేలం నిర్వహిస్తే అప్సెట్ ధరను మించి ఆదాయం వస్తుందని స్థానిక ప్రజలు భావిస్తున్నారు.

**గతంలో జీపీ కార్మికులకు సుదర్శన్‌రెడ్డి భరోసా**


ఫైల్

వేతనాలు పెంచాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని జీపీ కార్మికులు సమ్మె చేపట్టిన సమయంలో సుదర్శన్‌రెడ్డి సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు భరోసా ఇచ్చారు. అధికారంలోకి రాగానే కార్మికులకు వేతనాలు పెంచి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నవీపేట్ మేజర్ పంచాయతీకి సంతల వేలంతోనే అధిక ఆదాయం సమకూరుతుంది. అలాంటి వేలంలో సిండికేట్‌గా మారి ధరను అమాంతం తగ్గిస్తే జీపీ ఆదాయం పడిపోయే అవకాశం ఉంది. మరి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి హామీ మేరకు జీపీ కార్మికుల సమస్యలు తీరాలంటే వేలంలో అప్‌సెట్ ధర రావాల్సి ఉంది.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

మండలంలోని సికింద్రాపూర్ పెద్దమ్మ కాడి తాండ సర్పంచ్ సావిత్రి రమేష్ బీఆర్ఎస్ పార్టీని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొదిరే స్వామి, పట్టణ అధ్యక్షుడు జేజే నర్సయ్య, కుంట రమేష్, కొరాడి రాజు, గణేష్, సేవాలాల్, పల్లె శేఖర్, లింబాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

- తాగునీటి సమస్య తీర్చిన మలావత్ రమేష్



**నవతెలంగాణ-భీంగల్ రూరల్**

మండలంలోని దేవన్‌పల్లి గ్రామంలో తాళ్లకుంట మైనార్టీ ముస్లిమ్స్ సోదరులకు తాగునీరు లేకపోవడంతో తీవ్రఇబ్బందులో ఉన్న సందర్భంలో దేవనపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు మలావత్ రమేష్ నీళ్ల ట్యాంకర్ ద్వారా నీరు అందించారు. కార్యక్రంలో బీసీ అధ్యక్షుడు బోండ్ల గంగాధర్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రిగ్గ గంగాధర్, బడేషాద్ పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



**నవతెలంగాణ-డిచ్‌పల్లి**

ఇందల్‌వాయి పోలిస్ స్టేషన్ పరిధిలోని ఇండల్‌వాయి పెద్ద చెరువులో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్య అయ్యిందని ఎస్ఐ మనోజ్ కుమార్ తెలిపారు. అయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ఇందల్‌వాయి పెద్ద చెరువులో పడి ఉందని గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించిన ఎలాంటి ఆధారాలు లభించలేదని తెలిపారు. మృతుని ఒంటిపై బ్లాక్ కలర్ ఫుల్ హ్యాండ్ టీ షర్ట్, గోధుమ కలర్ ప్యాంట్ ఉందని, మృతుని వయస్సు 35 నుండి 45 ఏళ్ల మధ్య ఉంటుందని వివరించారు. పోలీస్ స్టేషన్‌లో ఏమైనా మిస్సింగ్ కేసులు, తప్పి పోయిన వ్యక్తులుఉంటే ఇందల్ వాయి పోలిసులను సంప్రదించాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీకి తరలించినట్లు ఎస్సై మనోజ్ కుమార్ తెలిపారు. మరిన్ని వివరాలకు ఇందల్ వాయి ఎస్ఐ 8712659854కు ఫోన్ చేసి సంప్రదించాలన్నారు.

## అయ్యప్ప జన్మదిన వేడుక



పూజలు చేస్తున్న భక్తులు

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండలంలోని ఉప్లూర్ గ్రామంలోని సారం గుట్ట అయ్యప్ప ఆలయంలో సోమవారం అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలతో పాటు అభిషేకం, డోలోత్సవం కార్యక్రమాలను అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్న వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి మేడారం భూమన్న, అయ్యప్ప సేవా సమితి సభ్యులు భక్తులు, పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ పార్లమెంటు సహ కోఆర్డినేటర్‌గా మాదాస స్వామి యాదవ్



**నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ**

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా, ఆదిలాబాద్ పార్లమెంటు కో కోఆర్డినేటర్‌గా బిజెపి సీనియర్ నాయకులు మాదాసు స్వామి యాదవ్‌ను నియమిస్తున్నట్లు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో ఆదిలాబాద్ పార్లమెంటు సీటుపై భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని అన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ కి, రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ కి, మాజీ ఎమ్మెల్యే, ఓబీసీ మోర్చా ఇన్చార్జి ఎండల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఢిల్లీ జెఎన్‌యూ విద్యార్థి ఎన్నికల్లో వామపక్షాల విజయం పట్ల సంబురాలు



స్వీట్ తినిపిస్తున్న నాయకులు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

ఢిల్లీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో జరిగిన విద్యార్థి సంఘ ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయదుందిబి మోగించిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు రఘురాం హర్షం వ్యక్తం చేశారు. నిజామాబాద్ నగరంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో సోమవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు కార్యకర్తలతో స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీ చేసిన అన్ని స్థానాల్లోనూ ఏబీవీపీ విద్యార్థి సంఘాన్ని ఓడించి తమ సత్తా చాటిందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగిన ఎన్నికల్లో వామపక్ష కూటమి ఘన విజయం సాధించిందన్నారు. ఢిల్లీ జేఎన్యు

ఎన్నికల్లో వామపక్ష కూటమి విజయం సాధించడం సంతోష కరమన్నారు. ఈ విజయం మతోన్మాద శక్తులకు స్థానం లేదని సంకేత మిచ్చిందన్నారు. రానున్న కాలంలో మతోన్మాద శక్తులు ఆగడాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షురాలు అంజలి , ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి రంజిత్, ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి నవీన్ కృష్ణ నగర నాయకులు కుశాల్, పాష,రమేష్, నవీన్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

బాల్కొండ నియోజకవర్గంలోని రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు జలపతిని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సోమవారం పరామర్శించారు. ఇటీవల జలపతి అమ్మ అనుమక్క అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకెట రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పడిగల ప్రవీణ్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలెపు నర్సయ్య కార్యకర్తలు ఉన్నారు.



నిజామాబాద్ సిటీ: హోలీ ఆడుతున్న ఎమ్మెల్యే



ఆర్మూర్‌లో...



డిచ్‌పల్లిలో...

# సంబురంగా హోలీ

**జిల్లా వ్యాప్తంగా హోలీ వేడుకలు**

**నవతెలంగాణ-ఆర్మూర్**

హెూలీ సందర్భంగా పట్టణంలోని పెర్కిట్ విద్యానగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హెూలీ సంబరాలు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ లావణ్య, అయ్యప్ప శ్రీనివాస్ తదితరులు పాల్గొని రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ధమాంక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కోటగిరి నర్సయ్య, లక్ష్మణ్, రఘుపతి, సంతోష్, గంగ మోహన్, ధరంపురి, సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

**లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ ఆధ్వర్యంలో...**

పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ గ్రీన్ రోటరీ క్లబ్ స్వచంద సంస్థల ప్రతినిధులు కలిసి పర్యావరణాన్ని రక్షించే పద్ధతిలో భాగంగా కృత్రిమ రంగులు ఒకరికొకరు పూసుకొని హెూలీ పండగ ఆత్మీయ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అనంతరం లయన్స్ గ్రీన్ వ్యవస్థాపక అధ్యక్షులు నివేదన్ హెూలీ పండగను పురస్కరించుకుని హిరణ్య కష్యపుని సోదరి హెూళికా (రాక్షసి) ప్రహ్లాదుడిని చంపబోయి తానకు తాను దహనమైపోయి చనిపోతుంది కాబట్టి నాటి నుండి ప్రతి సంవత్సరం హెూలీ పండగను జరుపుకుంటారని అన్నారు. కార్యక్రమంలో గ్రీన్ అధక్షులు జెంటిల్ కిడ్స్ ప్రకాష్, కార్యదర్శి అల్జపూర్ రాజేష్, ప్రతినిధులు పోల్కం వేణు, లీడర్ శ్రీనివాస్, సంతోష్, రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు గుండు శ్రీనివాస్, బెల్దార్ శ్రీనివాస్, గోవర్ధన్, కిరణ్, డి జే.సంజయ్, జీవి అజయ్ పాల్గొన్నారు.

**నవీపేట్** : రంగుల పండుగ హెూలీ సందర్భంగా మిత్రులందరు కలిసి ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. పండగ సందర్భంగా యువకులు, పెద్దలు, పిల్లలు ఇంటింటికీ వెళ్లి మిత్రులను కలుసుకొని ఆనందంగా సంబరాలు చేసుకున్నారు.

**మండలంలో ఘనంగా హెూలీ వేడుకలు**

**కమ్మర్‌పల్లి** : మండలంలో సోమవారం హెూలీ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. అన్ని గ్రామాల్లో ఉదయం నుండి చిన్నారులు, యువకులు రంగులో మునిగితేలారు.యువకులందరూ ఒకరిపై ఒకరు రంగులు పోసుకుంటూ, కులమతాలకతీతంగా అంగరంగ వైభవంగా హెూలీ పండుగ సంబరాలు చేసుకున్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు ప్రజలకు హెూలీ శు భాకాంక్షలు తెలిపారు.

**నిజామాబాద్ సిటీ** : నగరంలోని ఆదివారం రాత్రి కామదహనం నిర్వహించారు. సోమవారం పిల్లలు పెద్దలు రంగులు పూసుకుని హెూలీ ఆడుకున్నారు. నిజామాబాద్ నగరంలోని ఇందిరా ప్రియదర్శని కాలనీలో పిల్లలు రంగు లు చల్లుకుని ఆనందంగా గడిపారు. గాయత్రి నగర్‌లోనూ పలువురు కేరింతలు కొడుతూ రంగులు ఆడారు.

**డిచ్‌పల్లి** : డిచ్‌పల్లి, ఇందల్‌వాయి మండలాల పరిధిలోని ఆయా గ్రామాల్లో ఆదివారం రాత్రి కామ దహనం చేశారు. సోమవారం హెూలీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి. యువకులు, చిన్నారులు ఒకరినొకరు రంగులు వేసుకుని సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. అదివారం సైతం గ్రామాల్లో హెూలీ పండుగ జరుపుకున్నారు. ప్రభుత్వం సోమవారం సెలవు దినం ప్రకటించడంతో చిన్నారులు, పెద్దలు, యువకులు హెూలీ కేరింతలతో ఆనందంగా హోలీ జరుపుకున్నారు. అత్వంగ్ టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ వద్ద సిబ్బంది రంగులు వేసుకుని సంబరాలు చేసుకున్నారు.

**హెూలీ సంబురాల్లో ఎమ్మెల్యే**

**నిజామాబాద్‌సిటీ** : జిల్లా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు, కార్యకర్తలతో కలిసి అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా హెూలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. హెూలీ పండుగకు ఒక ప్రత్యేకత ఉందని హెూలీక అనే రాక్షసి సంహారం జరిగిన సందర్భంగా ఈ పండుగను జరుపుకుంటామని తెలిపారు. మథుర, బృందావనంలో 16 రోజుల పాటు హెూలీ పండుగ ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ సందర్భంగా ఇందూర్ ప్రజలందరికి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా మండల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్పొరేటర్స్, కార్యకర్తలు, బీజేపీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ: హోలీ ఆడుతున్న చిన్నారులు



కమ్మర్‌పల్లిలో...



నవీపేట్‌లో...

# పంట కొనుగోలును వేగవంతం చేయాలి

- తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్

**నవతెలంగాణ-కంఠేశ్వర్**

పంట కొనుగోలును వేగవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం నిజామాబాద్ పట్టణంలోని నాందేవాడ రైతు సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండించి కొనుగోలు కేంద్రాల వద్దకు తెచ్చినప్పటికిని అకాల వర్షాలవల్ల చేతికొచ్చిన పంట నాశనం కాకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను వేగవంతం చేయాలన్నారు. ఇప్పటికే బోధన్ డివిజన్ ప్రాంతంలో పంటలు కోసి కొనుగోలు కేంద్రాలు తీసుకొస్తు న్నప్పటికీ కొనుగోలులో కాలయాపన జరుగుతుందని అన్నారు. సాధారణ ఎన్నికల ఉండడం వల్ల అధికారులు కొనుగోలు కేంద్రాలపై దృష్టి సారించి హమాలీలు, లారీల సమస్య లేకుండా పంట వెంటనే రైస్‌మిల్‌కు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులందరికీ ఎకరానికి రూ.20వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. యాసంగి పంట ఇబ్బందులు లేకుండా అధికారులు కొనుగోలు కేంద్రాలు పెంచి రైతుల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎం.గంగాధరప్ప, జిల్లా కమిటీ సభ్యులు గంగామణి, బొంబాయి నారాయణ, మురళి, లక్ష్మీ, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పల్లపు వెంకటేష్

## వేసవి వేళ..

# అగ్ని ప్రమాదాల పట్ల జాగ్రత్త

- మండేస్వభావం ఉన్న వాటి పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఫైర్‌సేఫ్టీ శాఖ సూచనలు

**నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ**

వంట గది, వంట చేలు, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రులు, విద్యాసంస్థలు, ఆఫీసులు, పెట్రోల్‌బంకులు, వ్యాపార సముదాయాలు.. ఇలా స్థలమేదైనా సరే వేసవి కాలం అప్రమత్తంగా ఉండాల్సిందే. సహజంగా వేసవిలోనే అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. గ్రామాల్లో, పట్టణాలలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. పట్టణ, గ్రామీణ ప్రాంతలలో ఎండిన గడ్డి, ఇతర వ్యర్థాలను కాల్చి వేస్తుంటారు. ఆ సమయంలో జాగ్రత్తగా ఉండకపోతే గాలికి ఎగిసిపోయే నిప్పురవ్వలు ఎగిరి సమీపంలో ఉన్న ఇంటి పరిసరాల్లో పడితే మంటలు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయి. పట్టణ ప్రాంతాల్లో అయితే ఎక్కువగా విద్యుత్ సంబంధిత అగ్ని ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. అగ్ని ప్రమాదం ఏర్పాటులో ఉన్నప్పటికీ ఆస్తినష్టంతోపాటు ప్రాణనష్టమూ వాటిల్లుతుంది. అందుకే వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైన ఉంది.



నిజామాబాద్ నగరంలో కొన్ని జరిగిన ఘటనలు గత 3 నెలల క్రితం దేవీ రోడ్‌లో వ్యాపార సముదాయంలో అగ్నిప్రమాదం ఏర్పడి సుమారు 30 లక్షల నష్టం జరిగింది. అక్కడ నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. అంతేకాకుండా ఈ నెలలో పెద్ద పోస్ట్ ఆఫీస్ ప్రాంతంలో అగ్నిప్రమాదం నెలకొంది. అక్కడ సుమారు 5 లక్షల వరకు నగదు నష్టం వాటిల్లింది. మొన్నటికి మొన్న రైల్వే స్టేషన్‌లో భోగిలకు నిప్పు రవ్వలు చెలరగడంతో అగ్నిపక శాఖ మండలు అర్పివేయడంతో సుఖాంతం అయ్యింది. నగరంలోని నగరం ప్రాంతంలో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లు వద్ద మంటలు వ్యాపించడంతో అగ్నిప్రమాదం శాఖ మండల అర్పడంతో మంటలు చెల్లాబద్దాయి. అందువలన వేసవి కాలంలో అగ్ని ప్రమాదకాలు జరిగే అవకాశాలు ఉన్నందున, జాగ్రత్తలు పాటించడం చాలా అవసరం. అంతేకాకుండా అగ్నిమాపక శాఖ 101 నెంబర్ కు ఫోన్ చేసి అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

**సూచనలు పాటించాలి**

సూల్స్, షాపింగ్‌మాల్స్, ఆసుపత్రుల్లో ఆర్‌సీసీ లేదా కాంక్రీట్ స్లాబులను మాత్రమే పై కప్పుగా వాడాలి. ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి. సెల్లార్లలో ఆటోమేటిక్ స్ప్రింక్లర్స్‌ను ఉపయోగించాలి. మాల్స్, హాస్పిటల్స్‌లో అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు క్షేమంగా బయటపడేందుకు సరైన ప్రణాళికను రాసిన చార్ట్ లు, అది అందరికి కనపడే విధంగా ఉంచాలి. ప్రమాద సమయంలో ఆసుపత్రులు, స్కూల్స్ నుంచి బయటికి వెళ్లు మార్గాలలో మెట్లు, తలుపు వద్ద ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడాలి. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు అగ్నిప్రమాదం సంభవించకుండా మినియేచర్ సర్క్యూట్ బ్రేకర్స్‌ను అమర్చుకోవాలి. పరిసరాలు శుభ్రతను పాటించాలి, ఆవరణంలో చెత్తాచెదారం లేకుండా చూసుకోవాలి, అగ్ని ప్రమాదం జరుగుటకు ఉన్న ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆ ప్రాంతాలను ప్రమాదరహితం చేయాలి.

వంటింటిలో గాలి, వెలుతురు ఉండేటట్లు చూడాలి, వంటింట్లో చిన్నపిల్లలను అజాగ్రత్తగా వదలరాదు. చెడిపోయిన గ్యాస్ ట్యూబ్‌లు వాడరాదు. ఎల్‌పీజీ వాడకం పూర్తయిన వెంటనే రెగ్యులేటర్ వాల్ ఆపివేయాలి. గ్యాస్ లీకవుతున్నట్లు అనుమానం వస్తే రెగ్యులేటర్ తీసివేయాలి, అదే సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్ ఆన్, ఆఫ్ చేయరాదు. మండుతున్న స్టవ్‌లో కిరోసిన్ పోయవద్దు. కిరోసిన్, డీజిల్, పెట్రోల్, అదనపు గ్యాస్ సిలిండర్ వంటివి వంటగదిలో ఉంచరాదు. దుస్తులకు నిప్పు అంటుకుంటే పరుగెత్తవద్దు, నేలపై దొర్లండి లేదా దుప్పటి చుట్టుకోండి. కాలిన శరీర భాగం మీద చల్లని నీరు పోయరాదు. పొగతో నిండిన గదుల్లో మోచేతులు, మోకాళ్లపై పాకండి, ముక్కుకు, నోటికి అడ్డంగా తడిగుడ్డ నుంచి గాలి పీల్చడం ద్వారా కార్బన్ డయాక్సైడ్‌ని పీల్చకుండా ఆపవచ్చు. చిన్న పిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, పటాకులు, ఇతర మంట మండే వస్తువులు, పేలుడు పదార్థాలు ఏవీ అందుబాటులో ఉంచరాదు. కాల్చిన సిగరెట్లు, బీడీలు, చుట్టలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా బయటకు పారవేయరాదు. పాడైన విద్యుత్ వైర్లను వాడొద్దు, ఓవర్ లోడ్ వేయవద్దు. ఎలక్ట్రికల్ సాకెట్ నందు కెపాసిటీకి తగిన ప్లగ్‌ను మాత్రమే వాడాలి. ఇంటి నుంచి ఎక్కువ రోజులు సెలవులకు బయటికి వెళ్లినప్పుడు ఎలక్ట్రికల్ మెయిన్ ఆఫ్ చేయాలి.

## బాధితునికి మొబైల్ ఫోన్ అందజేత

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఎస్సై గణేష్ బాధితునికి మొబైల్ ఫోన్‌ను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దోమకొండ మండల కేంద్రానికి చెందిన చిన్నగారి నర్సయ్య గత కొన్ని నెలల క్రితం తన మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి మొబైల్ ఫోన్‌ను రికవరీ చేసి అతనికి అందజేశామని ఎస్సై గణేష్ తెలిపారు.



## నేడు కొండాపూర్‌లో కుస్తీ పోటీలు

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని కొండాపూర్ గ్రామంలో కుస్తీ పోటీలు మంగళవారం నిర్వహించనున్నట్టు గ్రామపెద్దలు తెలిపారు. ప్రతి ఏటా ఆనవాయితీగా హోలీ పండుగను పురస్కరించుకొని మరుసటి రోజు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. అందులో భాగంగానే మంగళవారం మధ్యాహ్నం నుంచి కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్టు వివరించారు. కొబ్బరికాయ కుస్తీ నుంచి మొదలుకొని రెండు తులాల వెండి కడియం వరకు విజేతలకు బహుమతులు ఇవ్వనున్నట్టు తెలిపారు. మండలంతోపాటు ఇతర మండలాలకు చెందిన మల్లయోధులు కుస్తీ పోటీలలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# రంగుల జోష్

- ఉమ్మడి జిల్లాలో హోళీ వేడుకలు

నవతెలంగాణ-విలేకరుల బృందం

కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లోని పలు గ్రామాల్లో హోళీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి కామదహనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా చిన్నారులు ఉదయం నుంచే రంగులు చల్లుకుంటూ ఆనందంగా గడిపారు. చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుని నృత్యాలు చేస్తూ సందడి చేశారు.

**నాగిరెడ్డిపేట్ :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆదివారం రాత్రి కామదహనం నిర్వహించి సోమవారం ఉదయం నుంచి హోలీ పండుగను జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండగను ఘనంగా నిర్వహించారు.

**వర్ని :** రుద్రూర్ మండలంలో 1992 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు హోలీ పండగను సంతోషంగా జరుపుకున్నారు. అక్బర్‌నగర్ మాజీ సర్పంచ్ భర్త వరప్రసాద్ పూర్వ విద్యార్థులు ఏకమై హోలీ పండుగ సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు.

**కోటగిరి :** మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని ఆనందంగా గడిపారు. కోటగిరి ఎస్సై సందీప్ హోలీ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

**లింగంపేట్ :** మండలంలోని ఆయా గ్రామాల్లో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు పూసుకుంటూ హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యువకులు గ్రామంలోని ప్రధాన వీధుల గుండా తిరుగుతూ ఆటపాటలతో తోటి మిత్రులకు రంగులు పూస్తూ హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని మోతే, నల్లమడుగు, శెట్టిపల్లి సంగారెడ్డి, శెట్టిపల్లి భవానీపేట్, మంబోజిపేట్, లింగంపేట్, ఐలాపూర్, పోల్కంపేట్, కన్నాపూర్, పోతాయిపల్లి, రాంపల్లి, బానాపూర్, బోనాల్, జల్దిపల్లి గ్రామాలతో పాటు గిరిజన తండాలో సైతం హోలీ సంబరాలు నిర్వహించారు.

**హోళీ ఆడిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి**

**వర్ని :** బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి సోమవారం తన నివాసంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరికొకరు రంగులు పూసుకున్నారు. అనంతరం ఆయనకు పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి నియోజకవర్గం ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


బోధన్: హున్సాలో...


మద్నూర్: హోలీ ఆడుతున్న చిన్నారులు


రెంజల్: హోలీ ఆడుతున్న చిన్నారులు


రామారెడ్డి: హోలీ అనంతరం నీటితొట్టిలో చిన్నారుల స్నానాలు


గాంధారి : హోలీ వేడుకల్లో మహిళలు..



కోటగిరిలో..


నాగిరెడ్డిపేట్‌లో..


పోతంగల్‌లో యువత..


రెంజల్: తాడ్‌బిలోలిలో...


వర్ని: రుద్రూర్‌లో..


రెంజల్: వీరన్నగుట్టలో...


వర్ని: హోలీ వేడుకల్లో ఎమ్మెల్యే పోచారం

## 28న బోధన్ బార్ అసోసియేషన్ ఎన్నికలు

నవతెలంగాణ-బోధన్



బోధన్ బార్ అసోసియేషన్ కార్యవర్గ ఎన్నికలు ఈనెల 28న నిర్వహించనున్నట్టు ఎన్నికల ప్రధాన అధికారి, సీనియర్ న్యాయవాది సిహెచ్.వీ. హనుమం తరావు సోమవారం తెలిపారు. ఎన్నికల నిర్వహణలో సహకరించటం కోసం సహా ఎన్నికల అధికారిగా జి.రవీందర్‌ను నియమించినట్లు ఆయన తెలిపారు. కార్యవర్గ ఎన్నికల కోసం ఈనెల 18 నుంచి 20వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించగా నామినేషన్ల ఉపసంహ రణ అనంతరం అధ్యక్ష పదవి కోసం పోటీలో ఇద్దరు సభ్యులు ఉండడంతో ఎన్నికలు నిర్వహించనున్న ట్లుగా ఆయన తెలిపారు. అధ్యక్ష పదవి కోసం వెంకటేశ్వ రరావు దేశాయ్, ఈ. పోశెట్టిలు పోటీ పడుతున్నారని తెలి పారు. ప్రధాన కార్యదర్శి పదవి కోసం ఎస్ఎస్ఆర్. కోటేశ్వరరావు, ఎస్. ఈశ్వర్ పోటీలో ఉన్నారని, ఉపాధ్యక్షు లు, సంయుక్త కార్యదర్శి, కోశాధికారి, గ్రంథాలయ సెక్రటరీ పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ వచ్చాయని ఆ పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించినట్టు వివరించారు. అదేవిధంగా ఏడుగురు సభ్యులను కార్యనిర్వహణ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్టు పేర్కొన్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పదవులకు ఎన్నికను ఈనెల 28వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు బోధన్ కోర్టు ఆవరణలోని బార్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. మధ్యాహ్నం మూడు గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తదనంతరం ఫలితాలు వెలువడుతాయని హనుమంతరావు తెలియజేశారు.

## భవానీపేట్‌లో మల్లన్న కళ్యాణ మహోత్సవం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని భవానిపేట్ గ్రామంలో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని సోమవారం నిర్వహించినట్లు యాదవ సంఘం సభ్యులు తెలిపారు. యాదవుల ఆరాధ్య దైవమైన కేతమ్మ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అంగరంగ వైభవంగా కొనసాగింది. కళ్యాణ మహోత్సవానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. అగ్నిగుండాల మీదుగా భక్తులు మల్లన్న దేవుడిని స్మరించుకుంటూ నడిచారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒగ్గు కథ కళాకారుల చేత కళా ప్రదర్శన నిర్వహించారు. మూడు రోజులపాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

## హోళీ శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు

నవతెలంగాణ-కామారెడ్డి

ఆది, సోమవారాలలో హోలీ పండుగ జరుపుకుంటున్న జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా ఎస్పీ సింధు శర్మ సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ జరుపుకున్నట్టుగానే జీవితంలో సైతం అందరూ కలిసిమెలిసి ఉండాలని జిల్లా ప్రజలకు సూచిస్తూ, జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రంగులు వేరైనా అన్ని కలిస్తేనే అందంగా ఉంటుందన్న చందంగా నేడు మనం అన్ని రంగులు కలిపి చల్లుకొని హోలీ పండుగను జరుపుకుంటున్నామని, అదే విధంగా అందరం కలిసి మెలిసి ఉండాలని కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి అన్నారు. హోలీ పండుగ సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గం ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు తెలిపారు.


ఎమ్మెల్యే రమణారెడ్డి


కలెక్టర్ జితేష్ వి.పాటిల్


ఎస్పీ సింధుశర్మ

## నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం ఎంపీపీ బుద్దె సావిత్రి అధ్యక్షతన నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ వెంకటేశ్ జాదవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిటిసిలు, జెడ్పిటిసి, మార్కెట్ కమిటీ చైర్మన్, సొసైటీ చైర్మన్, మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

## బాధితుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని నల్లమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండ లక్ష్మణ్‌ను ఎల్లారెడ్డి మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ సోమవారం పరామర్శించారు. నల్లమడుగు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొండ లక్ష్మణ్ వాకింగ్ చేసే క్రమంలో వెనుక నుంచి వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. కాళ్లు చేతులకు బలమైన గాయాలయ్యాయి. ఈ విషయం తెలిసిన మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ సోమవారం నల్లమడుగులోని లక్ష్మణ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అధైర్య పడవద్దు అండగా ఉంటానని భరోసానిచ్చారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించేలా ఏర్పాటు చేస్తానన్నారు. ఆయన వెంట గ్రామస్తులు దిగంబర్, రజాక్, నారాయణ, గ్రామస్తులు తదితరులున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
మంగళవారం మార్చి 26, 2024 www.navatelangana.com



## ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ టీం మేనేజర్‌గా తలారి సంజీవయ్య



నవతెలంగాణ-(వేల్పూర్ )ఆర్మూర్

కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరులో రెండు రోజుల పాటు జరిగే ఆరవ ఇండియా ఓపెన్ అథ్లెటిక్స్ పోటీలకు తెలంగాణ మేనేజర్ గా తలారి సంజీవయ్య ఎన్నికయ్యారు. వేల్పూర్ మండలంలోని జాన్కంపేట గ్రామానికి చెందిన ఈయన సికింద్రాబాద్ రైలు నిలయంలో సీనియర్ సూపర్డెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈనెల 25, 26 తేదీల్లో జరిగే మహిళ పురుషుల టీంతో సంజీవయ్య బయలుదేరినట్లు ఆయన స్నేహితుడు ఎల్ఎఫ్ఎల్ ప్రధనోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ తెలిపారు. ఇండియా టీంతో పాటు ఇతర దేశాల క్రీడాకారులు పాల్గొంటున్నట్లు స్థానిక విలేకరులకు తెలిపారు.

## అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో సోమవారం అఖిల భారతీయ అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పురోహితులు నాగేష్ శర్మ, ,పెంట జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ నాయకుల చేరిక




నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం హరికిషన్, యువజన నాయకులు వెంకటేష్ గౌడ్, తీగల బాల్ రెడ్డి, గడ్డం లింబారెడ్డి, ఏలేటి నరేష్ రెడ్డి, బద్దం నవీన్ రెడ్డి, గడ్డం మోహన్, అంకం అశోక్, జెల్లబాలు, దేవుడు సాయిలు సోమవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ముత్యాల సునీల్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగస్వామ్యం అయ్యి, ప్రజల చెంతకు సంక్షేమం అందించే కార్యక్రమంలో సేవకులుగా పనిచేయడానికి పార్టీలోకి వచ్చిన మిత్రులకు ఆహ్వానం పలుకుతున్నానన్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రంగు అనిల్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సారెడ్డి, దామోదర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లైసెన్స్, ఆయుధాలు అప్పగించాలి

### పోలీస్ కమిషనర్ వెల్లడి

నవతెలంగాణ-కంఠేశ్వర్

లోక్‌సభ ఎన్నికల ప్రణాళిక (షెడ్యూల్) వెలువడిన నేపద్యంలో నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఆర్మ్స్ లైసెన్స్ పొందిన వారు సెక్షన్ 21 ఆఫ్ ఆర్మ్స్ యాక్టు 1959 ప్రకారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వారి యొక్క లైసెన్స్ ఆయుధాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో జమ చేయవలసినదిగా నోటిఫికేషన్‌ను జారీచేసినట్టు కమిషనర్ కల్మేశ్వర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరయినా లైసెన్స్ ఆయుధాలు జమ చేయనట్లయితే వారిపై ఆర్మ్స్ యాక్టు ప్రకారంగా చట్టరిత్య చర్యలు తీసుకోనున్నట్టు పేర్కొన్నారు. ఎవరైతే ఈ ఉత్తర్వుల నుండి మినహాయింపు పొందగోరుతారో వారు, జిల్లా ఆర్మ్స్ స్క్రీనింగ్ కమిటి, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాల కోసం ప్రేమ్ కుమార్, ఇన్‌స్పెక్టర్, సిసిఎస్ (87125-96820)ని సంప్రదించాలని తెలిపారు.

## 'ఎస్పీఎం మొండి వైఖరి వల్లే సమ్మె'

- లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి కిషోర్‌బాబు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

సిర్పూరు పేపర్ మిల్లు యాజమాన్యం అవలంబిస్తున్న మొండి వైఖరి కారణంగానే నేడు లారీ యాజమానులు సమ్మె చేపడుతున్నారని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.కిషోర్‌బాబు అన్నారు. మిల్లు వైఖరిని నిరసిస్తూ స్థానిక అసోషియేషన్ కార్యాలయం ముందు ఆయన చేపడుతున్న నిరాహారదీక్ష సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్షా శిబిరం వద్ద ఆయన మాట్లాడుతూ 2019లో తాము సమ్మె చేపడితే అప్పటి యాజమాన్యం చర్చలకు పిలిచి దేశంలోని 125 ప్రాంతాలకు పేపర్ రవాణాకు అనుమతి ఇచ్చిందని, కాని కేవలం 12 ప్రాంతాలకు మాత్రమే రవాణాకు అవకాశం కల్పిస్తున్నారన్నారు. అదే సమయంలో అపుడే నిర్ణయించిన లారీ కిరాయిలు ఇప్పటికీ చెల్లిస్తున్నారన్నారు. 2019తో పోలిస్తే ఇపుడు డీజీల్ రేట్లు, టోల్‌టాక్స్‌లు విపరీతంగా పెరిగాయన్నారు. అప్పటి రేట్లతో లారీలు నడుపాలంటే తలకు మించిన భారమైందని అన్నారు. జిల్లాకు వచ్చిన ఇన్‌ఛార్జి మంత్రి సీతక్కను తాము కలిసి వివరించామని, తమవి న్యాయమైన డిమాండ్లేనని ఆమె అంగీకరించిందని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం మిల్లు యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ తమపైనే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా మిల్లు యాజమాన్యం మొండి వైఖరి వీడి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

**దీక్షా శిబిరం సందర్శించిన మాజీ ఎమ్మెల్యే**

కాగా సోమవారం దీక్షా శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లు యాజమాన్యం సోమవారం సాయంత్రంలోగా సమస్య పరిష్కారించాలని, లేనిపక్షంలో మంగళవారం ఉదయం నుండి తానే దీక్షకు కూర్చుంటానని స్పష్టం చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు విశ్వప్రసాద్‌రావు ఉన్నారు.

**ఎనిమిది మందితో కమిటీ ఏర్పాటు.. వెనువెంటనే చర్చలు**

గతంలో లారీ అసోషియేషన్ సభ్యులతో చేసుకున్న ఒప్పందం ప్రకారం సమస్యల పరిష్కారానికి కమిటీ వేయాలనే ప్రతిపాదనకు ఇటు లారీ ఓనర్స్ అసోషియేషన్, అటు ఎస్పీఎం యాజమాన్యం అంగీకారం తెలుపడంతో ఎనిమిది మందితో కమిటీని ఏర్పాటు చేశారు. మిల్లు యాజమాన్యం నుండి నలుగురు, లారీ ఓనర్స్ అసోషియేషన్ తరపున నలుగురితో కమిటీ ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం స్థానిక ఎస్పీఎం క్లబ్‌లో ఈ కమిటీ సమావేశమై చర్చలు జరిపింది.

## ఆశ్రమ పాఠశాలలో బియ్యం రవాణా

- అడ్డుకున్న బాలికలు
- పాఠశాలలో గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-జైనూర్

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించి ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆశ్రమ పాఠశాలలో అక్రమంగా బియ్యం బయటకు వెళ్తుంది. గమనించిన విద్యార్థినిలు ఈ బియ్యం రవాణను అడ్డుకున్నారు. సోమవారం మండలంలోని పాట్నాపూర్ ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాలలో సంఘటన జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు మీడియాతో మాట్లాడుతూ కొన్ని నెలల నుండి పాఠశాల నుండి అక్రమంగా బియ్యం తీసుకెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నుండి గిరిజన బాలికలకు నాణ్యమైన భోజనం అందించి వారు అయురారోగ్యాలతో ఉండాలనే ఉద్దేశ్యంతో సన్నబియ్యం పంపిణీ చేస్తుండగా అక్రమంగా అమ్మడం ఎంతవరకు న్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజూవారీగా పాఠశాలలో రాత్రి సమయంలో స్టడీ అవర్స్ నిర్వహిస్తారు. అందులో ఆదివారం రాత్రి 7.30 గంటలకు పాఠశాలలో టీఎస్ 13 యుటీ 4364 అనే ఆటోను ఆశ్రమ పాఠశాల లైట్లు ఆఫ్ చేసి ఆటోను లోపలికి తీసుకొచ్చారు. ట్రాలీ ఆటోను బియ్యం ఉన్న గోదాం వరకు తీసుకెళ్లి సుమారు 15 క్వింటాళ్ల బియ్యాన్ని ఆటోలో వేసి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుండగా విద్యార్థినిలు వసతిగృహం నుండి పరుగెత్తుకుంటూ వచ్చి ఆటోను ఆపినట్టు తెలిపారు. అనంతరం విషయం తెలుసుకున్న గ్రామస్తులు అక్కడికి వచ్చారు. ఆటో డ్రైవర్‌ను ఎందుకు తీసుకెళ్తున్నారని వివరాలు అడుగగా పారిపోయారని తెలిపారు. బియ్యాన్ని అక్రమంగా అమ్మడం సరైన పద్ధతి కాదని పాట్నాపూర్ గ్రామస్తులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని నిలదీశారు. రాత్రి వేళలో తాను విధుల్లో లేకపోవడంతో తనకు తెలియకుండా చేశారని, తప్పకుండా వారిపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. అనంతరం గ్రామస్తులు ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నతాధికారులను సంప్రదించి పాఠశాలలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.





నిజామాబాద్‌సిటీ : నగరంలో హోలీ సంబురాల్లో యువత, చిన్నారులు, మహిళలు

# ఆనందాల కేళి



కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో హెూలీ సంబరాలు అంబరాన్నంటాయి. ఒకరిపైఒకరు రంగులు చల్లుకుంటూ హెూళీ సంబరాల్లో మునిగిపోయారు. వీధులగుండా డప్పులతో పాటలు పాడుతు రంగులు పూసుకున్నారు. యువతులు తమతోటి వారికి రంగులు చల్లుకుంటూ హెూలీని జరుపుకున్నారు. చిన్న పిల్లలు తోటిపిల్లలపై రంగునీళ్లను చల్లుకున్నారు. ఉదయం నుంచే స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద రంగులు పోసుకోవడంతో వీధులన్ని ఇంద్రధనస్సును తలపించాయి. పలుచోట్ల హెూలీ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా కాలనీల కమిటీల ఆధ్వర్యంలో డీజే సౌండ్ సిస్టంలను ఏర్పాటు చేసుకుని హెూలీసంబరాలు జరుపుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు, కుల సంఘాలవారు ఉత్సాహంగా హెూలీ పండుగను జరుపుకున్నారు.

నవతెలంగాణ-విలేకరులు





హోలీ వేడుకల్లో యువతులు





కామారెడ్డి : కలెక్టరేట్‌లో..







కంఠేశ్వర్: జిల్లా కేంద్రంలో..

## వివాహిత అదృశ్యం



**నవతెలంగాణ-కామారెడ్డి**

వివాహిత అదృశ్యమైంది. వివరాలిలా ఉన్నాయి.. సీఐ చంద్రశేఖర్ రెడ్డి వివరాల ప్రకారం.. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లికి చెందిన మంచిర్యాల స్వరూపరాణి (46) 25.3.2024న కుటుంబ విషయంలో భర్తతో గొడవపడి ఆమె పుట్టిల్లు అయిన కామారెడ్డిలోని విద్యానగర్‌కు వెళ్లింది. అక్కడి నుంచి సోమవారం ఉదయం 8:30 గంటల సమయంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లింది. కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా.. ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో భర్త మంచిర్యాల బ్రహ్మాచారి సోమవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వెళ్లేటప్పుడు లైట్ గ్రీన్ కలర్ చీర, నలుపు రంగు పట్టీలు గల జాకెట్టును ధరించి ఉన్నదని పోలీసులు తెలిపారు. ఈమె ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్లో తెలుపాలని సూచించారు.

## నీటి సమస్య త్వరలోనే పరిష్కారం

**నవతెలంగాణ-భిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా నీటి సమస్య ఏర్పడడంతో మంచినీటి ట్యాంకర్ ద్వారా ప్రతి ఇంటికి సరఫరా చేస్తున్నట్టు పంచాయతీ కార్యదర్శి అనిత తెలిపారు. మంచినీటి ట్యాంక్ నుంచి వచ్చే పైప్‌లైన్ పలుచోట్ల మూసిపోవడంతో నీటి సరఫరా కావడం లేదని సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు త్వరలోనే సమస్య పరిష్కరించనున్నట్టు వివరించారు.



ట్యాంకుతో నీటి సరఫరా చేస్తున్న దృశ్యం

# అనుమతి ఒకటి.. నిర్మాణం మరొకటి..



ఫైల్

- తనిఖీలు చేయని పంచాయతీ కార్యదర్శులు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- డిటిసిపి అనుమతి లేని కమర్షియల్ నిర్మాణం
- ఆదాయం కోల్పోతున్న పంచాయతీలు

**నవతెలంగాణ-భిక్కనూరు**

ఒకరిని చూసి మరొకరు ఏమౌతుందిలే మన సర్పంచ్, వార్డు మెంబర్లే.. మేనేజ్ చేస్తే సరిపోతుంది. అనుమతి ఎలా ఉన్నా మనకు నచ్చినట్టు నిర్మాణం చేసుకోవచ్చు అన్న చందంగా వ్యవహరిస్తున్నరు కొందరు. గృహ నిర్మాణాల విషయంలో పూర్తి బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే. కానీ పర్యవేక్షించాల్సిన పంచాయతీ అధికారులు సైతం పాలకవర్గం చెప్పిన విధంగా అనుమతులు ఇస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

ఇంటిని నిర్మించాలంటే గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకొని దరఖాస్తులో చూపించిన విధంగానే ఇంటిని నిర్మించాల్సి ఉంటుంది. దరఖాస్తు ఎలా ఉన్నా నిర్మాణంలో మాత్రం తేడాలుంటే పంచాయతీ అధికారులు ఇంటిని నిర్మిస్తున్న యజమానులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గృహ నిర్మాణ సమయంలో ఇంటిని నిర్మిస్తున్నామని మ్యాప్‌లో చూపిస్తూ విచ్చలవిడిగా కమర్షియల్ నిర్మాణాలు చేపడుతూ పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారు.

కామారెడ్డి జిల్లాలోని గ్రామ పంచాయతీలలో చూసిన గృహ నిర్మాణాల అనుమతులలో భారీ తేడాలు కనిపిస్తున్నాయి. గృహాన్ని నిర్మించుకుంటున్నామని పర్మిషన్ తీసుకుని కమర్షియల్ కాంప్లెక్స్, షట్టర్లు వేస్తున్నా చర్యలు తీసుకోవలసిన కార్యదర్శులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి గృహ నిర్మాణానికి అనుమతి రుసుము, ఇంటి పన్ను చాలా తక్కువగా ఉంటుంది. అనుమతి గ్రామపంచాయతీలోనే పంచాయతీ కార్యదర్శి ఇస్తారు. కమర్షియల్ కాంప్లెక్స్, వ్యాపార షటర్ల నిర్మాణానికి జిల్లా కేంద్రంలోని డిటిసిపి అధికారి అనుమతి తీసుకొని జిల్లా అధికారి వచ్చి పర్యవేక్షించిన తర్వాత కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మించాల్సి ఉంటుంది. కమర్షియల్ నిర్మాణ అనుమతికి రుసుము, పన్ను సైతం ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది.

పంచాయతీ కార్యాలయంలో అనుమతులు తీసుకోవడం చాలా సులువుగా ఉన్న, డిటిసిపి అనుమతులు తీసుకోవడం జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుందని రుసుము కూడా పెద్ద మొత్తంలో చెల్లించాల్సి వస్తుందని పంచాయతీ కార్యాలయంలోనే గృహనిర్మాణ మ్యాప్‌లో గది అని చూపించి కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్నారు. మ్యాప్‌లో చూపించిన విధంగా నిర్మాణం చేపట్టకుంటే పంచాయతీ కార్యదర్శులు పరిశీలించి జరిమానా, నోటీసులు అందజేయాల్సి ఉంటుంది. నిబంధన విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారికి ఇప్పటివరకు నోటీసులు అందజేసిన దాఖలాలు లేవు.

భిక్కనూర్, దోమకొండ, రాజంపేట, బిబిపేట్, మాచారెడ్డి మండలాలలో నూతనంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తున్న పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి కమర్షియల్ నిర్మాణానికి డిటిసిపి అనుమతి చాలా సులువు. అనుమతి కోసం స్క్రూట్‌ని చార్జ్ రూ.5000, యూజర్ ఛార్జ్ రూ.1000 చెల్లించి నిర్మాణం చేపడుతున్న ప్లింత్ ఏరియాకు చదరపు గజానికి 10 రూపాయల చొప్పున చెల్లించి అనుమతి తీసుకుంటే సరిపోతుంది.

గ్రామ పంచాయతీలలో గృహ నిర్మాణాలకు పంచాయతీరాజ్ చట్టం 2018 జీవో నెంబర్ 67 నిబంధనల ప్రకారం 300 చదరపు మీటర్ల వరకు మాత్రమే పంచాయతీ కార్యదర్శులు అనుమతి ఇచ్చే అధికారం ఉంది. అలాగే 10 మీటర్ల ఎత్తు వరకు మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని అంతకుమించి 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ, 10 మీటర్ల కంటే ఎత్తు నిర్మాణాలు చేపడితే డిటిసిపి అనుమతి తీసుకోవాలి. నిర్మాణాలు చేపట్టిన తర్వాత పంచాయతీ కార్యాలయంలో ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తీసుకోవలసి ఉంటుంది.

కమర్షియల్ నిర్మాణాలు చేపడితే నిర్మాణంలో 27.5శాతం పార్కింగ్ ఏరియా, రహదారికి 6 మీటర్ల దూరం నిర్మించాల్సి ఉంటుంది. అనుమతి కూడా డిటిసిపి అధికారిచే తీసుకోవలసి ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టిన వారిపై పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి చర్యలు తీసుకోకపోతే జీవో నెంబర్ 268 ప్రకారం పంచాయతీ కార్యదర్శి, పాలకవర్గంపై శాఖ పర్యమైన చర్యలు తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది.

ప్రస్తుతం గ్రామపంచాయతీలలో కమర్షియల్ నిర్మాణాలలో ఎక్కడ కూడా డిటిసిపి అనుమతి తీసుకున్న దాఖలాలు లేవు. 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిర్మించిన దరఖాస్తు చేసుకునే మ్యాప్‌లలో తక్కువ చూపించి ఎక్కువ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు. కమర్షియల్ నిర్మాణాలు చేపడుతున్న దరఖాస్తు తప్పుగా చూపించి గ్రామపంచాయతీ నుంచి అనుమతి పొందుతున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా నిర్మాణాలు చేపడుతున్నా, నిర్మాణాలు పూర్తయిన తర్వాత పర్యవేక్షించాల్సిన పంచాయతీ కార్యదర్శులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా డిటిసిపి అనుమతి లేకుండా నిర్మిస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంచి గ్రామ అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఎంతైనా ఉందని ప్రజలు కోరుతున్నారు.

### కమర్షియల్ నిర్మాణాలకు డిటిసిపి అనుమతి తీసుకోవాలి



గ్రామ పంచాయతీలలో కమర్షియల్ కాంప్లెక్స్, వ్యాపార సముదాయాలకు నిర్మిస్తున్న నిర్మాణాలకు, 300 చదరపు మీటర్ల కంటే ఎక్కువ నిర్మాణం చేపట్టిన డిటిసిపి అనుమతి తప్పనిసరి. అనుమతి లేకుండా నిర్మిస్తే శాఖపరమైన చర్యలు తప్పవు.
– డిటిసిపి అధికారి నరహరి

## చేరికలతో క్రాస్ ఓటింగ్‌కు అవకాశం

- జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో భారీగా చేరికలు
- గెలుపు ధీమాలో కాంగ్రెస్, ఇతర పార్టీలు

**నవతెలంగాణ-మద్నూర్**

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని కొందరు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్, బిజెపి పార్టీలో చేరుతున్నారు. పార్టీలలో చేరికలతో పోటీ అభ్యర్థుల్లో ఉత్సాహ కనిపిస్తున్నప్పటికీ ఈ పార్లమెంట్ పరిధిలో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి.

జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో 7 నియోజకవర్గాలున్నాయి. వీటి పరిధిలో అంచనాల ప్రకారం ఓటర్ల సంఖ్య.. 16,35,098 మంది ఓటర్లు ఉన్నట్లు సమాచారం. వీరిలో పురుషుల ఓటర్లు 7,98,915 మంది ఉండగా, మహిళ ఓటర్లు 8,36,124 ఉన్నారు. 59 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికలు నువ్వా నేనా అనే రీతిలో బిజెపి పార్టీ అభ్యర్థి బీబీ పాటిల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ ఓటర్ల కోసం ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. ఓటర్లు మా వైపే ఉన్నారు అనే ధీమాతో కాంగ్రెస్, బిజెపి పార్టీలు గెలుపు కోసం ప్రజలను మలుపుకునేందుకు పార్టీలలో చేరికల కోసం రాత్రింబవళ్ల కష్టపడుతున్నారు. ఎన్నికల పోలింగ్ తేదీ దాదాపు మరో 50 రోజులు ఉంది. ఇప్పటి నుంచి చేరికలు అప్పటివరకు ఎటువైపు ఓటర్లను మలుపు తిప్పుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. చేరికలతో ఎక్కడ చూసినా జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలపైనే చర్చలు వినబడుతున్నాయి. ప్రస్తుతం బిజెపి, కాంగ్రెస్ పార్టీలు గెలిపే ధ్యేయంగా ముమ్మర ప్రయత్నాలు జరుపుతున్నారు. చేరికలతో పార్టీలో ఉత్సాహం నెలకొన్నా.. చివరగా ఓటర్ల నాడి మాత్రం అంతుచిక్కడం లేదు.

## హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే

**నవతెలంగాణ-జుక్కల్**

నిత్య జీవనంలోని కష్టాలను కాసేపు మరిచి, వయోభేదం లేకుండా జుక్కల్ నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి కేరింతలతో ఆనందోత్సాహాల నడుమ రంగులతో జరుపుకునే ప్రకృతి పండుగ హెూలీ అని మాజీ శాసనసభ్యులు హన్మంత్ షిండే అన్నారు. హెూలీ పండుగ భారతీయ సామాజిక సాంస్కృతిక జీవన ప్రత్యేకతను చాటుతుందని, వసంతాన్ని తమ జీవితాల్లోకి ఆహ్వానిస్తూ జరుపుకునే హెూలీ పర్వదిన సందర్భంగా ఆ ప్రకృతీమాత ప్రజలందరినీ చల్లగా చూడాలని హన్మంత్ షిండే ప్రార్థించారు. హోలీ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## వదలపర్తిలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏర్పాటు



ఎన్నికైన గ్రామ కమిటీ

**నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్**

నాగిరెడ్డిపేట మండలంలోని వదలపర్తి గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఏర్పాటు చేసినట్లు సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా బోయిని యాదయ్య, మహిళా కమిటీ అధ్యక్షురాలుగా సింగం విజయ, బీసీ కమిటీ అధ్యక్షునిగా లింగముల ప్రభాకర్, యూత్ కమిటీ అధ్యక్షునిగా చాకలి గోపాల్, ఎస్సీ సెల్ అధ్యక్షునిగా దాలు వాళ్ళ సంజీవులు, బాలచందర్ గౌడ్‌ను ఏకగ్రీవంగా నియమించినట్లు రామచంద్రారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఆయన వెంట కొరపతి గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రమోద్‌రెడ్డి, మైబురెడ్డి, ప్రవీణ్‌కుమార్, వంచరి చంద్రం, కొరపతి రాములు తదితరులున్నారు.

## ఎంపీ ఎన్నికల్లో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా గంప గోవర్ధన్

- ప్రకటించిన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు

**నవతెలంగాణ-కామారెడ్డి**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ మాట్లాడుతూ తనను పార్లమెంట్ ఎన్నికల కోసం కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జిగా నిలబెట్టినందుకు రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కృషి కోసం తాను రాత్రి పగలు కష్టపడతానన్నారు.

# ఊపిరి ఆడట్లే..

## భిక్కనూర్‌లోని కెమికల్ కంపెనీతో వెదజల్లుతున్న దుర్వాసన

- అనారోగ్యాల బారిన పడుతున్నామని ఆవేదన
- కంపెనీపై మరో ఉద్యమానికి సిద్ధం : గ్రామస్తులు

కామారెడ్డి జిల్లా భిక్కనూర్ పట్టణంలో గల కెమికల్ కంపెనీతో తమకు ఊపిరి ఆడట్లేదని పట్టణ ప్రజలతో పాటు, సమీప గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కెమికల్ కంపెనీ నుంచి వచ్చే విషవాయువులతో గాలి కాలుష్యమవుతోందని, తద్వారా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అంటున్నారు. కెమికల్ వాసనతో ఊపిరాడకుండా చేస్తున్న కెమికల్ కంపెనీపై మరో ఉద్యమం చేపట్టనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాత్రయితే చాలు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నామని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, గర్భిణులు శ్వాసకోశ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడాల్సి వస్తోందని వాపోతున్నారు. -నవతెలంగాణ,భిక్కనూర్

### గాలి కాలుష్యమవుతోంది



కెమికల్ కంపెనీ వల్ల గాలి కాలుష్యం అవుతోంది. రాత్రి సమయంలో ఇబ్బందులు పడుతున్నాం. కంపెనీ నుండి ఎలాంటి ప్రమాదం ఉండదని కంపెనీ యాజమాన్యం బాండ్ పేపర్‌పై రాసిచ్చి ఇప్పుడు మాట తప్పింది. తప్పకుండా మరోసారి గ్రామం నుండి ఉద్యమాన్ని ఉధృతం చేసి కంపెనీని ముట్టడిస్తాం. – భూమయ్య (కాచాపూర్)

### ప్రజలను కాపాడండి



ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న కెమికల్ కంపెనీ నుండి ప్రజల ప్రాణాలు కాపాడాలి. గతంలో కంపెనీ వల్ల గ్రామంలో చేపలు, పశువులు మరణించాయి. ప్రస్తుతం చిన్నారులు, వృద్ధులు అనారోగ్యం పాలవుతున్నారు. రాజకీయ నాయకులు స్పందించి గ్రామాన్ని కాపాడాలి. – నవీన్ (కాచాపూర్)

### అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి



పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించి కెమికల్ కంపెనీ నుండి వసున్న వాసనను నియంత్రించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలి. అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి కంపెనీ నుండి కెమికల్ వాసన రాకుండా చర్యలు తీసుకోవాలి. – హరీంద్ర (సిద్ధ రామేశ్వరనగర్)

### వాసనతో నిద్ర పోలేకపోతున్నాం



కంపెనీ నుండి వెదజల్లే కెమికల్ వాసన భరించలేక రాత్రి సమయంలో నిద్ర పోలేకపో తున్నాం. ప్రజాప్రతి నిధులు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. రాత్రి సమయంలో కిటికీలు మూసి ఉంచి మాస్క్ వేసుకొని నిద్ర పోవాల్సి వస్తుంది. – సాయిలు (భిక్కనూర్)

### శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు



కెమికల్ వాసనతో వృద్ధులు శ్వాస తీసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. అందరూ నిద్ర పోయిన తర్వాత కంపెనీ నుండి ఎక్కువగా కెమికల్ వాసన వస్తుంది. 12 గంటల తర్వాత విపరీతమైన స్మెల్ వస్తుంది. గ్రామ పెద్దలు, ప్రభుత్వం పట్టించుకుని కంపెనీపై చర్యలు తీసుకోవాలి. – పరశురాములు (కాచాపూర్)

### 9 గంటల నుంచి ఘోరం



రాత్రి 9 గంటలకు కెమికల్ కంపెనీ నుంచి దుర్వాసన తీవ్రంగా వస్తోంది. రాత్రి నుంచి తెల్లవారుజామువరకు వాసన భరించలేకపోతున్నాం. గ్రామం నుంచి ఎన్నిసార్లు కంపెనీ యాజమాన్యానికి తెలియ జేసినా పట్టించుకోవడం లేదు. ప్రభుత్వమే స్పందించి గ్రామానికి న్యాయం చేయాలి. – రాకేష్ (సిద్ధరామేశ్వరనగర్)

# వరదకాలువ నీరు విడుదల చేయొద్దు

- నాగపూర్ క్రాస్ రెగ్యులేటరీ వద్ద ఉద్రిక్తత
- అధికారులతో వాగ్వాదానికి దిగిన రైతులు



అధికారులను నిలదీస్తున్న రైతులు

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

మండలంలోని నాగపూర్ క్రాస్ రెగ్యులేటరీ నుండి దిగువకు నీటి విడుదల చేయాలని అధికారులు చేసిన ప్రయత్నాన్ని సోమవారం రైతులు అడ్డుకున్నారు. వరద కాలువ 27.850 కిలోమీటర్ పాయింట్ వద్ద ఉన్న క్రాస్ రెగ్యులేటర్ నుండి దిగువకు నీటిని విడుదల చేయాలని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డిఈ గణేష్, వేయి రామారావు క్రాస్ రెగ్యులేటర్ వద్దకు వచ్చారు. ప్రస్తుతం వరద కాలువలో ఉన్న నీటిని గేట్లు ఎత్తి దిగువకు విడుదల చేయడానికి ప్రయత్నాలు చేస్తుండగా విషయం తెలుసుకున్న కమ్మర్ పల్లి, నాగపూర్, మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామాల రైతులు క్రాస్ రెగ్యులేటర్ వద్దకు చేరుకొని అధికారులతో వాగ్వాదానికి దిగారు. వరద కాలువలోని నీటిని దిగువకు వదిలితే తమ పంటల పరిస్థితి ఏమిటని అధికారులను రైతులు నిలదీశారు. ప్రస్తుతం వరి పంట పొట్ట దశకు చేరుకుందని, ఎండలు ఎక్కువయ్యాయని, భూగర్భ జలాలు అడుగంటి బోర్లు పోయడం లేదని అధికారుల దృష్టికి తీసుకు పోయారు. ఈ సమయంలో వరి పంటకు తడులు ఇవ్వకపోతే దిగుబడి మీద తీవ్ర ప్రభావం పడుతుందని, క్రాస్ రెగ్యులేటర్ గేట్లు ఎత్తేదే లేదని రైతులు పట్టుబట్టారు. ఈ విషయాన్ని డీఈ గణేష్ ఫోన్ ద్వారా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే ఎస్ఈ శ్రీనివాస్, ఈఈ చక్రపాణి క్రాస్ వద్దకు చేరుకొని రైతులతో మాట్లాడారు. ఇప్పటికే వారం రోజుల కిందటే నీటి విడుదలకు ఒప్పుకున్నామని, అధికారులు నీటిని విడుదల కూడా చేశారని, మళ్ళీ ఇప్పుడు నీళ్లు కావాలంటే ఎలా అని రైతులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. క్రాస్ రెగ్యులేటరీ నిర్మాణం నిబంధనల ప్రకారం తమకు చెందాల్సిన నీళ్ళు తమకే చెందాలని రైతులు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన ఎస్ఈ శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గంలోని ఐదు గ్రామాల రైతులు దిగువన నీటిమట్టం తక్కువ ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. వరదకాలువలో క్యాష్ రెగ్యులేటరీ వద్ద నీటిమట్టం నాలుగు మీటర్లు ఉందని, అందులో నుండి ఒక మీటర్ మట్టం నీటిని విడుదల చేస్తే ఐదు గ్రామాల రైతుల సమస్య కొంతైనా తీరుతుందన్నారు. తోటి రైతుల ఇబ్బందులను అర్థం చేసుకొని నీటి విడుదలకు రైతులు సహకరించాలని కోరారు. వరద కాలువలో క్రాసు రెగ్యులర్ నిర్మించినప్పుడు ఎవరి మాటలు వారికి ఉన్నాయని, తమ వాటాల నుండి నీటిని తీసుకెళ్తే ఈ ప్రాంత రైతుల పరిస్థితి ఏంటని అధికారులను రైతులు నిలదీశారు. ఇలా అయితే క్రాస్ రెగ్యులేటర్ నిర్మాణం ఎందుకు చేపట్టారో అధికారులు చెప్పాలన్నారు. కొద్దిసేపు రైతులు, అధికారుల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. చివరకు రెండు అడుగుల మేర క్రాస్ రెగ్యులేటరీ గేటు ఎత్తేందుకు రైతులు అంగీకరించారు. దీంతో ఊపిరి పీల్చుకున్న అధికారులు గేట్లెత్తి దిగువకు నీరు విడుదల చేశారు.

# అవినీతిని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తా

- కాంగ్రెస్ నాయకులు సిద్ధమా
- కోనసముందర్ సింగిల్ విండో చైర్మన్ సామా బాపురెడ్డి

**నవతెలంగాణ-కమ్మర్‌పల్లి**

కోన సముందర్ సింగిల్ విండోలో తాను అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ నాయకులు నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానని, నిరూపించ లేకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులు ముక్కు నేలకు రాస్తారా..? అని విండో చైర్మన్ సామ బాపురెడ్డి సవాల్ విసిరారు. సోమవారం మండలంలోని కోన సముందర్ సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విండో చైర్మన్‌గా సుమారు రూ.60 లక్షల వరకు తాను అవినీతికి పాల్పడినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుల విమర్శలు సరికాదన్నారు. అధికారులు తప్పు చేస్తే చట్ట ప్రకారం శిక్షించాలి తప్ప, తనపై తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలతో విండో పరిధిలోని రైతులను అయోమయానికి గురి చేయడం ఎంతవరకు సబబు అన్నారు. కాంగ్రెస్ నాయకుల బాగోతం రైతులకు అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ఆరోపణలు చేయడం మానుకొని ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు అమలు విషయంలో దృష్టిపెడితే బాగుంటుందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్తపై దాడి చేసిన, ఇబ్బందుల గురి చేసిన ఘటనలు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల్లో టిఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు కేసులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు కాలేరు శేఖర్, డైరెక్టర్ బుస్సాపురం నవీన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు